


# సూర్య

www.suryaa.com

నేటి దినపత్రిక

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 26 అక్టోబర్ 2025 పేజీలు 04

## అక్టోబర్ 27నుండి
# పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**



## నిర్మాణ పనులను
# వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల,అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో 129.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ
# పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**ఆసిఫాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీలో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బిలో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ( మిగితా..2లో )

# ఎస్.ఐ.ఆర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్)




ప్రక్రియను అత్యంత ఖచ్చితంగా,పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. (మిగితా. 2లో)

---

## ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాను
# పకడ్బందిగా సిద్ధం చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**నిర్మల్ ప్రతినిధి,అక్టోబర్25,సూర్య మేజర్ న్యూస్ :**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) ఓటర్ల జాబితాను ఖచ్చితత్వంతో, పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




అధికారులు ఆదేశించారు.శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2002లో రూపొందించిన ఎస్ఐఆర్ జాబితాను 2025 ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్-2002 మరియు ఎస్ఎస్ఆర్-2025 లింకేజీ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల సహకారంతో క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ చేపట్టాలని అన్నారు. ( మిగితా..2లో )

## ఎలాంటి పొరపాట్లు లేకుండా
# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**మంచిర్యాల ప్రతినిధి,అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి




లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించిన తర్వాత కేటగిరి సి, డి లను కేటగిరి ఏ కు లింక్ చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
ఆదివారం 26 అక్టోబర్ 2025

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్‌ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా ప్రక్రియ నిర్వహించాలని చేయాలని తెలిపారు.




జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. కేటగిరీల వారీగా బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు, సంబంధిత అధికారులతో రివిజన్ ప్రక్రియను నిర్వహిస్తామని తెలిపారు. బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ అందించి సహాయ ఎన్నికల అధికారి సమక్షంలో రోజు 2 పోలింగ్ కేంద్రాల వివరాలు యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని, 10 రోజులలోగా కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు శ్యామ్ లాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 27నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభం
### -ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస**

పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు అక్టోబర్ 27, 2025 నుండి ప్రారంభం కానున్నాయని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రైతులకు ఎంఎస్‌పీ (ఎం ఎస్ పి) ధర లభించేలా సీసీఐ కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా పత్తి కొనుగోళ్లు “కపాస్ కిసాన్ యాప్” ద్వారా మాత్రమే జరగాలని ఆదేశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలను ముందుగానే పరీక్షించేందుకు మార్కెట్ యార్డులో ట్రయల్ రన్ నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఇవో ల ఆధ్వర్యంలో 10 మంది రైతులను ఎంపిక చేసి, వారి పత్తిని గ్రామాల్లో ఆరబెట్టి తేమ శాతం 8% నుండి 12% మధ్యగా నిర్ధారించారని, అక్టోబర్ 24న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదిలాబాద్-ఏ ఆదిలాబాద్-బి కొనుగోలు కేంద్రాలను ప్రాథమికంగా ప్రారంభించినట్లు తెలిపారు.అక్టోబర్ 27వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రైతులు, జిన్నింగ్ మిల్ యజమానులు, సిసిఐ ప్రతినిధుల సమక్షంలో వేలంపాట ద్వారా ప్రైవేట్ ధర నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు.అక్టోబర్ 27 నాటికి ఆదిలాబాద్ లో ఏ, బి కేంద్రాలలో మొత్తం 252 మంది రైతులు స్లాట్లు బుక్ చేసుకున్నారని, మొత్తం సుమారు 8,128 క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరగనున్నట్లు కలెక్టర్ వివరించారు.ఎవరైనా వాస్తవాలను తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయకూడదని, అసత్య ప్రచారాలకు తావు ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, మద్దతు ధర విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అలాగే నిన్న జరిగిన ప్రాథమిక కొనుగోలు కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రైతు ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. రైతులు అవాస్తవాలను నమ్మవద్దని, ఎలాంటి ఆందోళన చెందకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి
### - జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**మంచిర్యాల, అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్టపెల్లి మధు మాట్లాడుతూ “జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వృత్తినిరతులు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ పథకం రెండవ విడతలో వర్కింగ్ జర్నలిస్టులకు షరతులు లేకుండా ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలి” అని తెలిపారు.అలాగే, కాశీపేట మండలంలోని సోమగూడెం టోల్‌ప్లాజా వద్ద స్థానిక విలేకరులకు ఉచిత రాకపోకలు కొనసాగించేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం సరిపడ స్థలం గుర్తించి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనాథ్,సతీష్ వేణుగోపాల్,సురేష్,నరేష్,సభ్యులు సురేందర్,సందీప్,కిరణ్, వీరస్వామి పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఎస్.ఐ.ఆర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలి
### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఈఓ




మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశమని, అందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో బాధ్యతాయుతంగా పని చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాలను పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని, క్యాటగిరీ వారీగా మ్యాపింగ్ కూడా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాను పకడ్బందిగా సిద్ధం చేయాలి
### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్-ఎస్ఆర్ డేటాతో సరిపోల్చి, రెండింటిలోనూ ఉన్న పేర్లను మినహాయించి,




2002 తర్వాత కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలను భౌతికంగా మరోసారి ధృవీకరించాలని ఆయన సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్‌ఓలు, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్‌ఓ సూపర్వైజర్లతో నిరంతర సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పద్ధతిగా అమలు చేయాలని సూచించారు. కేటగిరీ-‘ఏ’లోని వివరాలను నిర్ధారించి, ‘సి’, ‘డి’ కేటగిరీ వివరాలతో అనుసంధానం చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సర్వేలో భూ రికార్డులను
# డిజిటలైజ్ చేయాలి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి తహసిల్దార్లు, సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. మండలాల వారీగా కాడాస్ట్రాల్ మ్యాప్ లను నిర్వహించాలని, ప్రభుత్వం ఇచ్చిన నమూనా 1 నుంచి 6 వరకు సిద్ధం చేయాలని తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ మొదట ప్రభుత్వ భూమిని సర్వే చేస్తారని తెలిపారు. ఇనాం, అసైన్డ్, లావుని పట్టా ఇతర ప్రభుత్వ భూములను నిర్ధారించాలని, అటవీ భూములను సర్వే నుంచి మినహాయించాలని తెలిపారు. 6 మండలాల్లో పైలట్ సర్వే, 9 మండలాలలో 9 ప్రభుత్వ సర్వేయర్లు, ప్రతి మండలంలో లైసెన్స్ పొందిన సర్వేయర్ల 6 మంది సభ్యుల బృందం తమ పరిధిలోని గ్రామాలలో ఖచ్చితమైన సర్వే చేయాలని తెలిపారు. అనధికారిక నిర్మాణాలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ





భూములను గుర్తించాలని తెలిపారు. సర్వేకు అవసరమైన సామాగ్రి సమకూర్చడం జరుగుతుందని, ముందుగా గ్రామాలలో సర్వే పూర్తి చేసిన తర్వాత సెమి అర్బన్, అర్బన్ ప్రాంతాలలో నిర్వహించాలని తెలిపారు.

అనంతరం తహసిల్దార్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. 2002, 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశల వారీగా సమర్థవంతంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ల్యాండ్ సర్వే అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలలో పనుల పురోగతిపై సమీక్షా సమావేశం

**మందమర్రి, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని గ్రామ పంచాయతీలలో చేపట్టిన ప్రగతి పనుల పురోగతిపై ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ అధ్యక్షతన గ్రామ పంచాయతీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్లు, హరితహారం, ఇతర ప్రగతి పనుల మీద ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాటి పరిష్కారానికి పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని పులిమడుగు గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో రాజేశ్వర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీరేందర్, రాజేష్, రమేష్, సురేష్ ఉపాధి హామీ పథకం ఈసి మధు, టిఎ లు రాజన్న, కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈద లింగయ్య, సత్యనారాయణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి 15కోట్లు విడుదల

### - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణానికి మహర్దశ పట్టనుంది. పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాజాగా 15 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెల్లడించారు. పట్టణంలో వివిధ 52 అభివృద్ధి



పనుల కోసం నిధులు కేటాయించాలని మే 17వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపమని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో 52 పనులకు గాను రూ. 15 కోట్లు మంజూరు చేస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నిధులతో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, మురికికాలువలు, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు గాంధీ పార్క్ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిధులను మున్సిపాలిటీ లో ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి కోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా ప్రతినిధి కోలుకోవాలని పాదయాత్ర

**లక్షెట్టిపేట, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి, త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలో పాల్గొనాలని ఆశిస్తూ



మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మల్లికార్జున్ శనివారం సూరారం గ్రామం నుండి దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. శనివారం కాలినడక వెళ్లి సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షెటిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కాలినడకన వెళుతున్న మల్లికార్జున్ ను ఘనంగా స్వాగతించి, పూలమాలలు వేసి ఆయన వెంట పాదయాత్ర చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి ప్రజాసేవ లోకి రావాలని కోరుతూ కాలి నడకన వెళుతున్న మల్లికార్జున్ ను పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, మాజీ సర్పంచ్ బియ్యాల సుధాకర్, మాజీ వైఎస్ ఎంపీపీ పెండెం రాజు, మైనారిటీ సీనియర్ నాయకులు మహ్మద్ షేక్ అలీ, కాంగ్రెస్ నాయకులు లింగంపెల్లి తిరుపతి, సురేందర్త దితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**పెంబి, అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్:**

ఇల్లు లేని పేద ప్రజలందరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.



శనివారం పెంబి మండలంలోని కోసగుట్ట గ్రామంలో పివిటీజీ లకు గాను 33 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అవ్వగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భూమి పూజ చేసి అనంతరం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఇళ్ళు లేని పేద వారికి విడతల వారిగా అందరికి ఇళ్ళు ఇస్తాం అన్నారు. మంజూరు అయిన ఇళ్లను త్వరి తగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ రమేష్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, నాయకులు తులాల శంకర్, కృష్ణ మోహన చారి, గోదూరి భూమేష్, ఖాన్, రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల నివారణ ఉద్యమ సమావేశం

### - వివిధ సలహాలు ఇచ్చిన పుర ప్రముఖులు
### - బందర్ హటావో ఖానాపూర్ కో బచావో నినాదంతో ఉధృతం కానున్న ఉద్యమం
### - ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన పుర ప్రముఖులు

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జంగల్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో కోతుల నివారణ ఉద్యమ సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశానికి హాజరైన పుర ప్రముఖులు కోతుల నివారణ కొరకు వివిధ సలహాలు ఇచ్చినారు. ప్రజలందరూ కర్రలు పట్టుకొని కోతులను తరిమికొట్టాలని కొందరు సూచించినారు. అడవిలో ఆహారం దొరకక ఊరిలోకి




వస్తున్నాయని, వాటికి అడవిలో సమృద్ధిగా ఆహారం దొరికేటట్లు చేస్తే ఊరిలోకి రావని, అందుకొరకు అడవిలో విపరీతంగా పండ్ల చెట్లు పెంచాలని కొందరు సలహా ఇచ్చినారు. అడవిలోని కోతులు ఊరిలోకి రాకుండా అడవి చుట్టూ సోలార్ విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అటవీశాఖ మంత్రికి ఫిర్యాదు చేయాలని, అటవీ, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులపై ఒత్తిడి తేవాలని సలహాలు ఇచ్చారు. వివిధ ఉత్సవాల సందర్భంగా, పెండ్లి ల సందర్భంగా మిగిలిన ఆహారము కోతులకు వేయడం వలన అవి పట్టణ ప్రాంతానికి అలవాటు అయినవని అన్నారు. ఇంటిలో మిగిలిన ఆహారమును బయట పారవేయడం వలన కూడా కోతుల సంఖ్య ఎక్కువ కావడానికి కారణం అన్నారు. కోతులకు ఊరిలో ఆహారం దొరకకుండా చేస్తే అవి ఊరు విడిచి వెళ్లిపోయే అవకాశం ఉంది అన్నారు. కోతుల నివారణకు ప్రతి వీధికి ఒక కమిటీ వేసి, కోతుల నివారణ ఉద్యమ సభ్యుల సంఖ్య పెంచుకున్న తర్వాత దాదాపు రెండువేల మందితో ర్యాలీ తీయాలని, ఈ ర్యాలీ ద్వారా కోతుల తీవ్రత ఎంత భయానకంగా ఉందో ప్రభుత్వానికి అర్థం అవుతుందని అన్నారు. కోతుల నివారణకు మన ప్రయత్నం మనం చేస్తూనే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంపీ ఎమ్మెల్యేల ద్వారా ఒత్తిడి పెంచాలని అన్నారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎమ్మెల్యే లను సైతం భాగస్వాములు చేయాలని అన్నారు. కోతులను నివారిస్తేనే ఇంటి పన్ను కడతామని మున్సిపాలిటీ వారికి చెప్పాలని అన్నారు. కోతులను నివారించిన వారికే ఓట్లు వేయాలని, కోతుల నివారణ గురించి ఆలోచించని నాయకులను ఎన్నికలలో ఓడించాలని అన్నారు. ఆడ మగ కోతుల కొరకు ప్రత్యేక పార్కులు నిర్మించి, వాటి చుట్టూ సోలార్ విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో కోతుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. రెండవ సమావేశంలో కోతుల నివారణ ఉద్యమ కమిటీ కార్యవర్గం వేయనున్నట్లు వారు తెలిపినారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లి, మున్సిపల్ కమిషనర్ కు కోతులను నివారించాలని వినతి పత్రం సమర్పించినారు. ఈ కార్యక్రమంలో కోతుల నివారణ ఉద్యమం బాధ్యులు కల్వకుంట్ల నారాయణ, కోతుల నివారణ ఉద్యమ కర్త అమంద శంకర్, తిమ్మాపూర్ విడిసి అధ్యక్షులు బీసీ రాజన్న, ఖానాపూర్ విడిసి అధ్యక్షులు సతీష్ రావు దేశ్ పాండే, పుర ప్రముఖులు బక్కశెట్టి లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, ఎం ఏ వకీల్, ఆర్య స్కూల్ గంగాధర్, అల్లెపు పీటర్, అల్లాడి వెంకటేశ్వర్లు, అంబేద్కర్ అంకుల్,లాండేరి కిషన్,పొలసాని అనిల్ రావు,మైలారపు గంగాధర్,నడిమట్ల రమేష్, ఎనుగందుల నారాయణ, పుప్పాల ఉపేందర్, డి సుధాకర్, అడిదెల మహేష్, రాజేందర్, నారాయణ, పిట్టల భూమన్న, ఎనుగందుల కుమార్, అమంద రాజలింగు, మెడికల్ రాము, రంజిత్, మడిగెల గంగాధర్, గోడపురం సందీప్, రాజ్ పురోహిత్ ఇందర్ సింగ్, జోగు శ్రీనివాస్, డి ప్రవీణ్, రాజ్ పురోహిత్ లాలూ సింగ్, కట్ట ఆశన్న, బి. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు ఇష్టపడి చదవి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి

**రెబ్బెన, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివాలని వెంకటాచారి సెక్రెటరి (సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ) అన్నారు. శనివారం రెబ్బెన మండలం గోలేటి లోని సింగరేణి హై స్కూల్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, వసతులు, వార్షిక ఫలితాల వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులను స్టేజి పై భయం లేకుండా మాట్లాడేలా తీర్చిదిద్దాలని



ఉపాధ్యాయులకు సూచించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థి దశలో 7,8,9,10 వ తరగతుల విద్య ప్రధానమని అన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి మాత్రమే కాకుండా ప్రతి అంశం పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ విద్యసంవత్సంలో 10వ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలను ఉపాద్యయులకు సూచించారు. అంతకుముందు జిఎం కార్యాలయంలో ఇంచార్జి జిఎం మచ్చగిరి నరేందర్ అధికారులతో కలిసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం కె రాజమల్లు, డి. జిఎం (సివిల్) మదీనా బాషా, కరస్పాండెంట్ మండల శ్రీనివాస్, ప్రధానోపాద్యయులు రవితేజ, ఉపాద్యాయులు ఆర్ల రెడ్డి, వ్యాయమ ఉపాద్యాయుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాదవ్ సంతోష్ ని పరామర్శించిన-వాడే గజేందర్

**బోథ్, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుంటల గ్రామానికి చెందిన జాదవ సంతోష్ తల్లి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. సంతోష్ తల్లి మృతి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గజేందర్ వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## రామారావు మహారాజ్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఆడే గజేందర్

**నేరడిగొండ అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుంటాల గ్రామంలో శనివారం బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ రామారావు మహారాజ్ షెడ్డు గోపుర నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేశారు. నిర్మాణానికి రెండు లక్షల నిధులు మంజూరు



చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రామారావు గోపురం నిర్మాణానికి ఎందరో నాయకులకు విన్నవించిన ఏ నాయకుడు పట్టించుకోలేదని గ్రామస్తులు అన్నారు. ఆడ గజేందర్ దృష్టికి గోపుర నిర్మాణం తీసుకువెళ్లగానే వెంటనే నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తారని గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆడే వసంతరావు, ఎలేటి రాజశేఖరరెడ్డి, బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం, గ్రామ బిక్కు నాయక్, మాజీ సర్పంచ్ అశోక్, వసంత్, కపిల్ దేవ్, రమేష్, అశోక్, లింగన్న, సోమన్న, ప్రకాష్, ఖయ్యుం, జాదవ్ కిరణ్, రఘునాథ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్తిని విద్యార్థులతో కళాశాల సిబ్బంది సమావేశం

**నేరడిగొండ అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శనివారం విద్యార్థులతో కళాశాల కౌన్సిలర్ నాగారావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు ఏకాగ్రతతో చదువు మీద దృష్టి పెట్టాలని విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదువులో విజయం సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షబానా తరన్నం, అధ్యాపకులు పాల్గొన్నారు.



# కౌమార బాలికల సాధికారతకు అందరూ తోడ్పాటు అందించాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

కౌమార బాలికల సాధికారత, అభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి వర్గం చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో "స్నేహ" (స్నేహ - సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్మెంట్ అండ్ హెల్త్ ఫర్ ఆడోలేస్సెంట్స్) కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్నేహ కార్యక్రమం ప్రధాన లక్ష్యం 15%-%18 సంవత్సరాల వయస్సు గల యువతులను శక్తివంతం చేయడమేనని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువతుల్లో సంపూర్ణ ఆరోగ్య అవగాహన, సరైన పోషకాహారం, సురక్షిత వాతావరణం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా దారితీస్తుందని వివరించారు.



తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమం, విద్య, వైద్యం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అలాగే, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించే ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో యువతుల అధికారులు గ్రామాల వారీగా 15-18 సంవత్సరాల యువతులను గుర్తించి స్వయంసహాయక బృందాలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. యువతుల ఆర్థిక స్వావలంబన కోసం వీటిని బలోపేతం చేయాలన్నారు. సురక్షితత, భద్రత, పోషకాహారం, ఆర్థిక అవగాహన, మహిళా సాధికారత అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్నేహ గ్రూపులను గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించేలా చర్యలు భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు, ఓపెన్ స్కూల్, ఉల్లాస్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ గైడెన్స్ వంటి అంశాలపై వారికి మార్గదర్శకత్వం అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో కలిసి స్నేహ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థా.స) రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, సిడిపిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

## ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలి

### - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్,అక్టోబర్25,సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో పలువురు ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా



మండలాలవారిగా ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అనుమతులు లభించిన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, ఇతర ముడి పదార్థాల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దశలవారీగా నిర్మాణ పనులను సంబంధిత అప్లికేషన్లో పొందుపరుస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తలమడుగు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**తలమడుగు అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**

ప్రజారక్షణకై కుటుంబానికి అందనంత దూరం వెళ్లి అమరులైన పోలీస్



అమరవీరులను మేమెప్పుడూ వాళ్ల చాగాలను మర్చిపోలేని ఎస్సై రాధిక అన్నారు. పోలీసుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్



మహాజన్ ఆదేశాల మేరకు తలమడుగు మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ నుంచి తలమడుగు బస్టాండ్ వరకు పెద్ద మొత్తంలో యువకులతో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మండలానికి చెందిన యువకులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు.

## రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన్ పరీక్షకు ఎంపికైన విద్యార్థులు

**భైంసా టౌన్,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్రనిలయం, పులేనగర్ భైంసా పాఠశాల ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన్ పరీక్షకు సెలెక్ట్ అయ్యారు. నేడు హైదరాబాదులోనీ కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్లో జరిగే పరీక్షకు వెళ్తున్నారని ప్రధానాచార్యులు దేవేందర్ తెలియజేశారు. వీరికి పాఠశాల కమిటీ,సమితి తరపున ఆచార్యుల తరపున అభినందనలు తెలియజేశారు.



## జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, గ్రైండింగ్ యూనిట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,అక్టోబర్25,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, గ్రైండింగ్ యూనిట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాల పురోగతిని చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు







లింకేజీ, ఎన్‌పిఎలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక సహాయం, స్త్రీనిధి ప్రగతి, కౌమార సభ్యుల గుర్తింపు వంటి అంశాలపై వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి బజార్ యూనిట్లు, గ్రైండింగ్ యూనిట్ల స్థాపనకు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా బ్యాంకు లింకేజీ, ఎన్‌పిఎలు, స్త్రీనిధి రుణాల వసూలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆర్థిక సహాయం వంటి అంశాలపై సమీక్షించిన కలెక్టర్, లబ్ధిదారులకు సహాయం అందించడంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. స్త్రీనిధి రుణాలను వంద శాతం రీపేమెంట్ చేయాలన్నారు. రుణాలను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, ఎల్‌డిఎం ఉత్పల్ కుమార్, ఏపీఎం, డిపిఎం లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న ఎ4 మద్యం దుకాణాల కేటాయింపు

### - జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారి నందగోపాల్

**మంచిర్యాల,అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

నూతన మద్యం పాలసీ విధానం 2025- 27లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల పి.వి.ఆర్. గార్డెన్స్‌లో ఎ4 మద్యం దుకాణాలకు కేటాయింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారి నందగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు/ అధికృత వ్యక్తులు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

## మాజీ ఎంపిపీ గోమాస శ్రీనివాస్ ను కిడ్నాప్ చేసిన

# వ్యక్తుల అరెస్ట్

### - జ్యుడీషియల్ రిమాండ్ కు తరలింపు

**బెల్లంపల్లి, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండల మాజీ ఎంపీపీ గోమాస శ్రీనివాస్ ను కిడ్నాప్ చేసిన వ్యవహారంలో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రూరల్ సీఐ కార్యాలయంలో కిడ్నాప్ కు సంబంధించిన వివరాలను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సంఘటనలో నిందితుల వద్ద నుండి ఒక ఎర్టిగా కారు, 20 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుల్లో ఒకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ గోమాస శ్రీనివాస్ తాండూరు మండలం అచ్చులాపూర్ శివారులో లేని భూమి చూపెట్టి రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులను నమ్మించి 80 లక్షలు వసూలు చేశారని తెలిపారు. ఈ ఘటనలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో గోమాస శ్రీనివాస్ తో పాటు,అల్లం శీను,ఇప్ప భూమయ్య మరి కొంతమంది వ్యక్తులపై కేసు నమోదు అయిందన్నారు. పులిమడుగు గ్రామానికి చెందిన బాధితులు బండి సాగర్,బండి మల్లేష్ లు గోమాస శ్రీనివాసును కిడ్నాప్ చేసేందుకు 2 లక్షల 40 వేలు సుపారిని మాట్లాడారన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన గొల్ల సంపత్,బెల్లంపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన మైలారపు భీమేష్ ఏ అలియాస్ రవితో గోమాస శ్రీనివాసు ను కిడ్నాప్ చేయాలని చర్చించారని ఏసిపి వివరించారు. అంతేకాకుండా బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీకి చెందిన సాదిక్,డ్రైవర్ సాయి తేజ గోమాస శ్రీనివాసు కదలికలపై నిఘా పెట్టారని తెలిపారు. ఈ నెల 23 వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో బెల్లంపల్లి రోజ్ గార్డెన్ వద్ద గోమాస శ్రీనివాసు ను అడ్డగించి బలవంతంగా ఎర్టిగా కార్ లో ఎక్కించుకొని కిడ్నాప్ చేశారని ఏసిపి తెలిపారు. కొమురంభీం జిల్లా కాగజ్ నగర్, పెంచికల్పేట, దాహేగాం ప్రాంతాల వైపు కారులో తీసుకుపోయారని తెలిపారు. కిడ్నాప్ గురైన గొమాస శ్రీనివాస్ భార్య అదే రోజు తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఏసిపి పేర్కొన్నారు. ఫిర్యాదు అందుకున్న తాళ్ల గురిజాల పోలీసులు ఐదు టీంలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారన్నారు. ఎర్టిగా కారు మంచిర్యాల,లక్షెట్టిపేట మీదుగా హైదరాబాద్ కు వెళ్లారని ఏసిపి వివరించారు. శనివారం జన్నారంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ఎర్టిగా కారును తనిఖీ చేయగా కార్ లో గోమాస శ్రీనివాస్ తో పాటు కిడ్నాప్ కు పాల్పడ్డ మైలారపు భీమేష్, సాదిక్,సాయి తేజ,బండి మల్లేష్,బండి సాగర్ లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి ఎర్టిగా కార్ తో పాటు 20 వేల నగదు ను స్వాధీనం చేసుకొని, నిందితులను జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఏసిపి తెలిపారు. ఈ కేసులో నిందితుడైన గొల్ల సంపత్ పరారీలో ఉన్నాడని ఏసీపీ వివరించారు. ఈ కేసును 24 గంటల్లో చేదించిన సబ్ డివిజన్ పోలీసులందరినీ ఏసిపి రవికుమార్ అభినందించారు.